# మాతృహృదయం

కె. వి. ఆర్. శర్మ

రాత్రి పన్నెండు గంటలు కావస్తుంది. అయినా శారదకు మాత్రం నిద్రరావటంలేదు. మనసులో ఆలోచనలు అడవిలోని ముళ్ళపొదల్లా గజిబిజిగా అల్లుకుంటున్నాయి. ఎటునుంచి తుంచాలన్న సందు దొరకడంలేదు. మెల్లగా బెడ్ మీదనుండి లేచి అడుగులో అడుగు వేసుకుంటూ పెరటులో వున్న సన్నజాజపదిరి క్రింద కూర్చుంది. ఆకాశంవంక చూస్తూ ఎంత నిర్మలంగావుంది అనుకొనుకుంది. పౌర్ణమినాటి చంద్రుడు ప్రకాశవంతంగా వెలిగిపోతున్నాడు. కాని తనహృదయం విషాదంతో నిండిపోయింది తనకు జీవితంలో సంతోషం అనేది లేదా? మనసుకు శాంతి వుండదా? నిండుపున్నమి వెన్నెలలా తన బ్రతుకు పండేరోజులు ఇక ఈ జన్మలోరావా? ఎప్పుడు తను తృప్తిగా శ్వాసను పీల్చగలిగేది! ఈ ప్రశ్నలన్నీ తనకు ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రావు ముఖ్యంగా మనస్సులకు సంబంధించిన వాటికి. ఇపుడు తన పరిస్థితి అలాగే వుంది. ఒక్కసారి తనమనసు గతంలోకి పరుగు తీసింది.

తన చిన్నతనంలోనే తల్లిపోవటంచేత గారాబంగా పెంచి పెద్దచేశాడు తండ్రి. సుధాకర్ తనకంటె ఐదు సంవత్సరాలు పెద్ద బి ఏ ప్యాసయి గుమాస్తా వుద్యోగం చేస్తూ తండ్రికి రెక్కసహాయంగా వుంటున్నాడు. వూరికినే ఇంట్లో వుండటం ఎందుకని తను ఓ ప్రైవేటు కంపినీలో టైపిస్టుగా చేరింది. వుద్యోగంలో చేరేనాటికి తన వయసు ఇరువై సంవత్సరాలు మూడు సంవత్సరాలు కాలగర్భంలో ఇట్టే గడిచిపోయినాయి. ఎదిగిన ఆడపిల్లను ఎన్నాళ్ళనిమాత్రం కన్నతల్లితండ్రులు ఇంట్లో వుంచుకుంటారు? వివాహప్రయత్నం చెయ్యటం మొదలుపెట్టారు. రెండవ సంబంధమయినా వయసు ఏమంత ఎక్కువగా లేకపోవటంవల్ల సారథిని చేసుకోవటానికి ఒప్పుకుంది తను. సారథి మొదటిభార్య వారంరోజులుజ్వరం వచ్చి అగస్మాత్తుగా చనిపోయింది. ఇద్దరు పిల్లలు. అలనాపాలనాచూడటానికైనా తను మళ్ళీ పెళ్ళిచేసుకోవాలని కట్నంకూడా తీసుకోకుండా తల్లితండ్రులను వొప్పించి తనని వివాహం చేసుకున్నాడు. వివాహంచేసుకున్న తరువాత సారథి కోరికపై వుద్యోగానికి రాజీనామా చేసింది. మొదట్లో అంతా కొత్తగా అనిపించేది. రానురాను ఆ ఇంటి వాతావరణానికి అలవాటు పడింది. పెద్దపిల్లవాడి పేరు ప్రభాకర్. ఆరు సంవత్సరాలు. చిన్నపిల్ల అనూరాధ నాలుగు సంవత్సరాలు. ఇక సారథి మనసుని అర్థం చేసుకోవటం చాలాకష్టం. అతనిది విచిత్రస్వభావం ఎప్పుడూ ఏదో ఆలోచిస్తుంటాడు. సంతోషంగా మాట్లాడడు. ఇక తను ఏం చూసుకొని సంతోషంగా బ్రతకాలి? తను యాంత్రికంగా జీవిస్తున్నట్లనిపిస్తుంది అప్పుడప్పుడు. నేనుకూడా ఒకమనిషినే తనకూ కోరికలంటూ వుంటాయి కదా! ఆమాత్రం అర్థం చేసుకోలేడు? తాళికట్టినంత మాత్రాన తన వుద్దేశాలతో సంబంధం లేకుండా పురుషుడికి స్త్రీ ఎందుకు దాసత్వం చెయ్యాలి? కేవలం తను పనిమనిషిలా మిగిలిపోయింది. ఎన్నాళ్ళిలా తను జీవచ్ఛవంలా బ్రతుకు గడపడం? జీవితాన్ని తడుముకుంటున్నవు పగిలిపోయిన ఆలోచనల గాజు మేడముక్కలు గుచ్చుకొని వచ్చిన రక్తంలాంటి బాధ కలుగుతుంది. వెనుకనుండి భుజం మీద చేయి పడటంతో ఆలోచనలకు అంతరాయం కలిగి వెనక్కి తిరిగి సారథినిచూసి తల వంచుకుంది.

"ఏమిటి శారదా ఆలోచిస్తున్నావు?" అంటూ ప్రశ్నించాడు సారథి.

"ఏమీ లేదు" అంటూ మెల్లగా సమాధానం చెప్పింది.

[తరువాయి 18 వపుట]

[ 8వ పుట నుండి ]

"నిన్నొక విషయం అడుగాలను కుంటున్నాను నిజంచెప్తావుకదు శారదా"

"తప్పకుండా అనుమానిస్తున్నారా" సందేహంగా సారథి కళ్ళలోకి చూస్తూ అంది.

"లేదు నీ మీద నా కెటువంటి అనుమానమూ లేదు" అని ఓక్షణం ఆగి...... "నీకు పిల్లలంటే ఇష్టమా?"

"పిల్లలంటే ఎవ్వరికి మాత్రం ఇష్టముండదు" అంటూ ఆశ్చర్యంగా చూసింది"

"అంటే నీవుకూడా పిల్లల్ని కని పెంచాలని కోరికగా వుందన్న మాట."

ఈ మాటలు విన్న శారద విస్తుపోయిచూస్తు "ప్రతి స్త్రీకీ తను మాతృత్వం పొందాలనే కాంక్ష వుండటం సహజం. అలాగే నాకూ వుంది" ఈ మాటలు విన్న సారథి ముఖంలో రంగులు మారసాగాయి. పశ్చాత్తాపానికి ప్రతి రూపంగా కనిపిస్తున్నాడు. "సారీశారదా! నన్ను క్షమించిమని అడిగే అర్హత కూడా నాకు లేదు. నీకు ఎలా చెప్పాలో కూడా అర్ధం కావటం లేదు. నన్ను మనస్ఫూర్తిగా క్షమించ గలవా శారదా"

శారదకు సారథి మాటలు వింతగా తోచాయి. తనేమిటి! సారథని క్షమించడమేమిటి? తనేం తప్పు చేశాడని ఒకవేళ తెలీక తప్పుచేసినా భర్తను భార్య క్షమించడం ఎక్కడైనా వుందా! అనుకుంటూ "మీ మాటలే అర్థంకావటం లేదు. మీ కేమయిపోతారో నని భయంగా వుంది. మీ రెందుకు అంతగా బాధ పడుతున్నారో చెప్పండి మీ బాధలు పాలుపంచుకొనే భాగ్యత నాకు మాత్రం లేదా!'

సారథికి ఎలా మొదలుపెట్టాలో తెలీక చివరకు 'మన వివాహానికి ముందే పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్నాను. ఈ విషయం ముందేచెప్పాలన్న ఆలోచన రాలేదు.

శారదకు గుండె ఆగిపోయినట్లనిపించింది. హృదయం మోయలేని భారంతో కృంగిపోయినట్లయింది ఏమిటి సారథ చెప్పినమాటలు నిజమేనా! తనకు ఈ జన్మలో మాతృత్వం పొందేయోగం లేదా? అందరిచేతగొడ్రాలినిపించుకోవలసిందేనాతను హేభగవాన్ ఏం తప్పు చేశానని నాకీ శిక్ష విధించావు. ఇది నిజం కాకుండా కలలా మిగిలిపోకూడదా? 'అమ్మా' అని పిలిపించుకొనే భాగ్యంలేదా! 'ఎందుకులేదు. వుంది. నీవు కననంత మాత్రాన వాళ్ళు నీ బిడ్డలు కాకుండా పోతారా! నీవు వాళ్ళకు తల్లివి కావా!' అని మనసు హెచ్చరించింది అవును వాళ్ళు నా పిల్లలు నేనే వాళ్ళకు తల్లిని. వాళ్ళనింకా పెంచి పెద్దచేసి, పెళ్ళిళ్ళు చెయ్యాలి ఆ తృప్తితోటి తన జీవనయాత్రను సాగించాలి. అందులోని మాధుర్యాన్ని అనుభవించాలి.

'మాట్లాడవేం శారదా! నీ మనసు గాయపరచినందుకు నేనంటే నీకు అసహ్యం కలుగుతుందికదూ!'

'అవేంమాటలండి. మీరు అంతగా బాధపడవలసిన పనేముంది? నాకు పిల్లలు కలగనంత మాత్రాన వాళ్ళకు తల్లిని కాకుండా పోతానా! వాళ్ళు నా పిల్లలేనన్న తృప్తితో జీవిస్తాను వాళ్ళ భవిష్యత్తును పూలబాటలా తీర్చిదిద్దటానికి మనం కృషి చెయ్యాలి ఇదే నా ఆదర్శం అంటున్న వృద్ధబాధ గాం కారు? నా హృదయాంతరాలలో పొంగుతున్న నా జీవనసత్యం.'

శారద మాటలు విని ఆశ్చర్యను డైనాడు సారథి ఒక్కొక్కరి హృదయాలను అర్థం చేసుకోవటం చాలాకష్టం. ప్రపంచంలో కొందరు తన మనుగడకోసమే ఇతరుల్ని బ్రతకనిస్తారు మరికొందరు తనుకోసమే తాము జీవిస్తారు......... మరికొందరు ఇతరులకోసమే బ్రతుకుతారు. వారి జీవనసాఫల్యంలోనే తమ బ్రతుకు ఆనందంతో నింపుకుంటారు. 'మంచు కురుస్తుంది. లోపలికిపోదాం పదశారదా' అంటూ శారదచెయ్యి పట్టుకొని పడకగది వైపు దారితీశాడు సారథ.

శ్రీ రాఘవేంద్ర యోగీశ్వరులు
(శ్రీ) యోగాశ్రమము పెదవాల్తేరు విశాఖపట్టణము వారి
యోగ వ్యాయామము
'ఆరోగ్యశాస్త్రము'
వెల రు. 5-00లు
'గాలియాత్ర పరామర్శ'
వెల రు 4-00 లు
పుస్తకరూపములు
ఈ క్రిందివారివద్ద లభించును
ఉదయా ప్రింటర్స
సుల్తాన్ బజార్,
హైదరాబాద్.

Edited Publis hed by KASINADHUNI SUBRAMANYAM Sultan Bazar, Opp:Dilshad Talkies Hyderabad. Printed at Udaya Printers, Hyderabad.